RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 89 పేజీలు: 08 శనివారం13 సెప్టెంబర్2025




## పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఒక యువ రాష్ట్రం అన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, మంచి వాతావరణం, ఔటర్ రింగ్ రోడ్డు, గొప్ప ఎయిర్ పోర్ట్ వు న్నాయన్నారు. భాష సమస్య లేదు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ, పెద్ద సంఖ్యలో నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని వివరించారు. దేశం నలుమూలల నుంచి తెలంగాణలో కంపెనీలు పెట్టేందుకు సీఎఫ్ ఓలు కీలక భూమిక పోషించాలి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కలిసి పనిచేద్దామని ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు

# కర్ణాటకలో మళ్లీ కులగణన

ప్రజా గొంతుక డెస్క్ కర్ణాటకలో మళ్లీ సామాజిక, విద్య సర్వే (కులగణన)-2025 నిర్వహిస్తామని ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెలిపారు.రాష్ట్రంలో బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి అక్టోబరు 7వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. దీని కోసం రూ.420 కోట్లు కేటాయిస్తామన్నారు. 2015లో అప్పటి కమిషన్ అధ్యక్షుడు కాంతరాజ్ నివేదిక సమర్పించారని, ఆ సర్వే ముగిసి పదేళ్లు కావడంతో కొత్త సర్వే చేయించాలని తీర్మానించామని వెల్లడించారు.ఈ సర్వేను శాశ్వత బీసీ కమిషన్ పర్యవేక్షిస్తుందని చెప్పారు.



## మెట్రోరైల్ నడపలేం..



ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ మెట్రోరైల్‌ను వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు నిర్మాణసంస్థ ఎల్అండ్‌టీ తేల్చిచెప్పింది. నగరంలోని మూడు కారిడార్‌లలో పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో నిర్మించిన ఈ ప్రాజెక్టును కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేసింది.

## కూతురి పెండ్లి ఖర్చులు తండ్రి బాధ్యత



ప్రజా గొంతుక డెస్క్ కుమార్తె వివాహానికి అయ్యే సమంజసమైన ఖర్చులను భరించడం తండ్రి సహజ కర్తవ్యమని సుప్రీంకోర్టు శుక్రవారం చెప్పింది. దంపతులకు విడాకుల మంజూరును సమర్థిస్తూ, కుమార్తె పెళ్లి కోసం రూ.10 లక్షలు చెల్లించాలని భర్తను ఆదేశించింది.భార్యతో విభేదాలతో సంబంధం లేకుండా తండ్రిగా ఇది నెరవేర్చవలసిన కర్తవ్యమని పేర్కొంది.

## భారీగా పడిపోయిన టమాటా, ఉల్లి ధర

ప్రజా గొంతుక డెస్క్ పలు మార్కెట్లలో టమాటా, ఉల్లి ధరలు భారీగా తగ్గాయి. వర్షాల కారణంగా పంటలు కుళ్ళిపోతుండటమే కాకుండా మార్కెట్‌లో సరుకు..మోతాదుకు మించి చేరడం వల్ల ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. దాంతో రైతులు కనీసం కూలీ ఖర్చులు కూడా రాక నిరాశకు గురవుతున్నారు. మార్కెట్‌లో టమాటా ధర కిలోకు కేవలం రూ.2కి పడిపోయింది. ఉల్లి రైతులు కూడా ఇదే సమస్యతో పోరాడుతున్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యాపారులు ఉల్లి క్వింటాల్నీ కేవలం రూ.150కే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు



## పిల్లల్లో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

ప్రజా గొంతుక డెస్క్ చిన్న పిల్లల్లో కూడా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, ప్రాణాంతకమైన క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించి ప్రాథమిక దశలో చికిత్స చేయిస్తే మహమ్మారిని జయించవచ్చని ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి డాక్టర్లు సూచించారు.పిల్లలకు పదేపదే కారణం లేకుండా జ్వరం రావడం, ఆకలి




లేకపోవడం, బరువు తగ్గడం, కీళ్లనొప్పులు, తలనొప్పి, కడుపునొప్పి, లింఫ్నోడ్లు వాయడం, చర్మం పాలిపోయినట్లు కావడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలి. జన్యుపరమైన పరీక్షలు చేస్తే కొన్ని రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించగలం. అలా గుర్తిస్తే అప్పుడు వారిని చికిత్సకు పంపుతాం' అని వివరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం13 సెప్టెంబర్2025

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.శివంపేట. ప్రజా బంధుక న్యూస్, సెప్టెంబర్ 12 :మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన బొట్టు అంజయ్య అనారోగ్యంతో మరణించినాడు.బొట్టు అంజయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అంత్యక్రియల సహాయార్థం 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బిస్కుంది అంజయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ దావూద్, బిజిలిపురం సత్తయ్య, దేవుని బోయిన వెంకటేష్, కృష్ణ, కములయ్య గారి వెంకటేష్, రాజపేట చిన్న రాములు, సరిగారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో వేగంగా అభివృద్ధి పనులకు పరమేశ్వర్ రెడ్డి సహకారంతో శ్రీకారం : నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ మల్లాపూర్ లో ఇటీవలే నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో వెలువడిన సమస్యల్లో %ాజ% బస్తీ లో చాల రోజులనుండి ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుంది, గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో,అధికారుల సహకారంతో పనులు శరవేగంగ జరుగుతున్నాయి.ఈ సందర్భంగా అనిల్ కుమార్ పనులను పర్యవేక్షించి అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అడ్వైసర్ %ూ.+%.సుదర్శన్ ,మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,కోయలకొండ రాజేష్ ,%ఖ%.శివ ,బస్తీ వాసులు యెడల గణేష్ ,రఘు ,ప్రసాద్ ,సురేష్ ,నవీన్ ,హరి తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం హాస్టల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేము. మండల వర్కర్ల సంఘం నాయకులు మహేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిష్కరించాలని మండల వర్కర్ల



సంఘం నాయకులు మహేష్ వర్కర్లతో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ హాస్టల్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు.చాలీచాలని జీతాలతో మా కుటుంబాలను పోషించుకోలేక,మా తోటి ప్రభుత్వము వెట్టిచాకిరి పని చేపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మాకు జీవితభిమా,హెల్త్ ఇన్సర్స్,ఇంక్రుమెంట్స్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మేము హాస్టల్లో ఉదయము నాలుగు గంటల నుండి రాత్రి 8:30 గంటల వరకు పని చేయడం జరుగుతుంది.మాకు జీతాలు సమయానికి రాకపోవడం అదేవిధంగా మా తోటి శ్రమ దోపిడీ చేయిస్తుందని అన్నారు.వెంటనే ప్రభుత్వం మాకు జీతాలు పెంచి,ప్రతి నెల ఒకటవ తేదీ నాడు మాకు జీతాలు రావాలని సూచించారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వర్కర్ల యూనియన్ తరపున పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాములు,వెంకటయ్య,అంజమ్మ, మాధవి,వెంకటమ్మ,ఉన్నారు.

# 15. నుండి మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు హాల్టింగ్. చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్. దేవేందర్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారంకేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 15వ తేదీన మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్




డివిజన్ మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్. దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 8.15 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ - సికింద్రాబాద్ రైలును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని, అధికారులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# సిపిఎం పార్టీమాజీజాతీయకార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతి సభ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అచ్చంపేట :- అమ్రాబాద్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం తెలుగు పల్లి, కల్వలోనిపల్లి గ్రామాలలో చెన్నకేశవుల దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. సభకు సిఐటియు నాయకుడు జి.పర్వతాలు అధ్యక్షత వహించారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.%ఎ%ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు ఎస్. మల్లేష్ మాట్లాడుతూ "బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి, అట్టడుగు వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహానేత సీతారాం ఏచూరి. 1975లో ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్న ఏచూరి, ఆమె పదవికి రాజీనామా చేయాలని 5000 మంది విద్యార్థులతో ఆమె ఇంటి వద్ద ముట్టడిచేశారు. ఆయన నిజమైన ప్రజానాయకుడు" అని కొనియాడారు.ప్రస్తుత దేశ పరిస్థితులపై వ్యాఖ్యానిస్తూ"బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్తున్నాయి. ముస్లింలు, క్రైస్తవులు, దళితులు టార్గెట్ అవుతున్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి మనుస్మృతి అమలు చేయాలన్న కుట్ర సాగుతుంది. వీటికి ప్రతిఘటించాలి" అని పిలుపునిచ్చారు. అలాగే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. "ప్రజా వాగ్దానాలు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు కె. చరణ్, స్థానిక గ్రామాల ప్రజలు కె. బాలస్వామి, జి. జగన్నాథం, బి. కేశవులు, ఎన్. వెంకటేశ్వర్లు, ఎన్. జైపాల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, నాంపల్లి) నేరళ్లపల్లీ గ్రామం నందు కుమ్మరి సత్తయ్య అనారోగ్యంతో మరణించారు .అది తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ ప్రజాసేవలో భాగంగా 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయం లో కానీ తలుపు తట్టుతే చాలు నేనున్నాను అంటూ మనముందుండి పరిస్కరించే ధమ్మున్న గొప్ప నాయకుడు మన గఫార్ .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్, షేక్ హస్సేన్,మాద రమేష్, మేకల రాజు,గునేబోయిన యాదయ్య,మల్లయ్య , బచ్చనబోయిన కొండల్ ,వంగూరి సైదులు,ఎడ్ల వెంకన్న ,శ్రీరాములు,లింగస్వామి ,మేకల రాజు ,కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య,చందుపాషా,సైదుసేన్ ,బారి యాదయ్య ,ఎడ్ల చంద్రయ్య, పోలగోని నాగరాజు,ఎడ్ల అంజి,శ్రీశైలం,ఆక నర్సింహ,ఆక లింగయ్య నరసమ్మ, ఆక ప్రభు, ఆక యాదయ్య,ఎడ్ల పెద్దులు,మదగోని మారయ్య,పల్లె అంజనేలు,శ్రీరాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



# ప్రధాన రహదారిపై పడరాని పాట్లు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా వెంకటాపురం నుండి భద్రాచలం వరకు రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై అధికలోడుతో లారీలు తిరగడం వలన అనేక చోట్ల రోడ్లు పాడైపోయాయి. వెంకటాపురం నుండి భద్రాచలం వరకు ప్రయాణం చేయాలంటే వాహనదారులు మరియు ప్రజలు ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ సమస్య ఇలాగే కొనసాగుతుంది కానీ ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి సమస్యకు పరిష్కారం చూపలేక పోయారు. రోడ్డు వేయకున్నా కనీసం మరమ్మత్తు పనులు కూడా చేయలేదని,ఏజెన్సీ అభివృద్ధి చెందుతుందని ప్రగల్భాలు పలికే నాయకులకు ప్రధాన రహదారిపై పడుతున్న పాట్లు కనిపించకపోవడం షోచనీయం.ఈ మధ్య కురిసిన వర్షాలకు రోడ్డుపై నీరు నిలిచి పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. రోడ్డు పొసే సోయి ఈ పాలకులకు, అధికారులకూ ఎలాగూ లేదు కనీసం కాస్త కంకరపోసి ప్రయాణికుల కష్టాలు తీర్చొచ్చుకదా అని మండల ప్రజలు భాహిరంగంగానే విమర్శిస్తున్నారు. పదవుల మీద ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదని రాభోయే ఎన్నికలలో ఏవిధంగా మమ్మల్ని ఓట్లు అడుగుతారని అంటున్నారు.వెంటనే పజాప్రతినిధులు,అధికారులు చొరవ తీసుకొని రోడ్లు భాగుచేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

### త్రిబుల్ ఆర్ రోడ్డును ఉపసహరించుకోవాలని

# తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకన్న డిమాండ్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, మునుగోడు):మునుగోడు నియోజకవర్గంలోని పత్రిక విలేకరులతో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకన్న మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో వ్యవసాయ రైతులకు సారవంతమైన భూములు ఉన్నందున కోల్పోతున్న రైతులకు వారికి భూమిని చూపించి కోటి 50 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి గోస్కొండ వెంకటేష్ డిమాండ్ చేశారు.



త్రిబుల్ ఆర్ రోడ్ వల్ల నాణ్యతమైన భూములు కోల్పోవడం జరుగుతుంది కాబట్టి రైతులకు తెలియకుండా ఓపెన్ వాల్యుయేషన్ త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మించడం కరెక్ట్ కాదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా త్రిబుల్ ఆర్ రోడ్డు వేస్తే భూమికి భూమి ఇవ్వాలి, ఓపెన్ వాల్యుయేషన్ మీద ఎనిమిది రెట్లు పెంచి భూములు కోల్పోతున్న రైతులకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి తెలిపారు. అన్మైన్ మెంటు రూపొందించిన అన్మైన్ మెంట్ రద్దు చేయాలని రైతులు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోస్కొండ వెంకటేష్ ఒక ప్రకటనలో సూచించారు. త్రిబుల్ ఆర్ రోడ్డు ను ఉపసహరించుకోక పోతే,మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో భూములు కోల్పోతున్న రైతులకు కోటి యాభై లక్షల రూపాయలు ఇచ్చి భూములు కోల్పోతున్న రైతన్న వారి కుటుంబంలో ఒక్కరికిఉద్యోగం ఇవ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జయముఖీ కాలేజీలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు కార్యక్రమం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 12 సెప్టెంబర్ 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పరిధిలో గల , జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ ( నర్సంపేట) లో ఇస్కాన్ కూకట్‌పల్లి సహకారంతో, "క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు "సమాజంలో క్యాన్సర్ నిర్మూలన"పై ప్రసంగాలు చేసి, క్యాన్సర్ నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానం మరియు సమాజంలో అవగాహన పెంపుపై తమ అభిప్రాయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల




ప్రిన్సిపాల్ డా. వి. జానకి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. సందీప్, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి కోఆర్డినేటర్ జి. రాకేష్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినం సందర్భంగా సేవాపక్షం కార్యక్రమాలు ముఖ్యఅతిథిగా.ఈర్ల నవీన్

తరిగొప్పుల మండలం ప్రజాగొంతుక ప్రతినిధి తరిగొప్పుల మండల కేంద్రంలోని భక్త మార్కండేయ దేవస్థానం వద్ద తరిగొప్పుల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన



పురస్కరించుకొని సేవ పక్షం కార్యక్రమానికి కార్యశాల సన్నద సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ ఈర్ల నవీన్ కుమార్ విచ్చేసి వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజులపాటు రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలు, మండల కేంద్రంలో,గ్రామాలలో విజయవంతంగా నిర్వహించాలి. అలాగేసెప్టెంబర్ 17 నాడు జనగామ జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.అదేవిధంగా ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులు యూరియా లభించక అవస్థలు పడుతున్నారనిగ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎలక్షన్లు నిర్వహించడం లేదని ఈ ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడేల్లీ రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం రామాచారి, కొన్ని రాజు, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మూడవత్ రాజు నాయక్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాజు యాదవ్, బూత్ అధ్యక్షులు జీల సతీష్ యాదవ్ , అనిల్ నాయక్ ,కనకరాజు, అంకం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు వార్డెన్లపైఎస్సీ,ఎస్టీ,బీసీకమిషనర్కార్యాలయంలోఫిర్యాదు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో పనిచేస్తున్న పలు వార్డెన్లపై హైదరాబాద్ సంక్షేమ భవన్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషనర్లకు ఫిర్యాదు చేయడం జరిగింది. పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ పేర్కొన్నారు మంచిర్యాల జిల్లాలలో హాస్టల్లో పనిచేస్తున్న వార్డెన్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ, సమయపాలన పాటించకుండా, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు అంతేకాకుండా గత సంవత్సరం 2024 విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ బిల్లు విద్యార్థులకు ఇవ్వకుండా తన సొంతానికి వాడుకున్నాడు.ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ వార్డెన్ కి ఏ ఎస్ డబ్ల్యూ ఓ పోస్టింగ్ ఇవ్వడం సరైనది కాదని ఫిర్యాదు చేయడం జరిగింది తక్షణమే ఆ పోస్టింగ్ తొలగించి వార్డెన్ ని విధుల నుంచి తొలగించాలని కోరారు.లక్షట్ పేట మండలంలోని బీసీ పోస్ట్మాటిక్ హాస్టల్లో వార్డెన్ విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండడం వలన సమయపాలన పాటించకుండా, మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వలన హాస్టల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి.ఆసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.కాబట్టి తక్షణమే వార్డెన్ నీ శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం.గత సంవత్సరం మంచిర్యాల సాయి కుంట గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పై విద్యార్థుల పట్ల, టీచర్ల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ హెచ్ఎం ని ఇంకో పాఠశాలకి బదిలీ చేశారే తప్ప విధుల నుండి తొలగించలేదు తక్షణమే నైతం శ్రీనివాసుని విధుల నుంచి తొలగించి.రెండు కేసులైన రిమాండ్ కి తరలించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో.పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్,జిల్లా నాయకులు కార్తీక్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తీన్మార్ మల్లన్న బీసీ నినాదంతో కొత్త పార్టీ. పలువురు కాంగ్రెస్ నాయకులు చేరిక



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తీన్మార్ మల్లన్న ఆశయ సాధనకై పనిచేసేందుకు, రానున్న రోజుల్లో మన పార్టీ జెండాను ఎత్తుకునేందుకు ముందుకు రావడం జరిగింది. వారికి మహేష్ వర్మ తీన్మార్ మల్లన్న తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ కండువాను కప్పి ఆహ్వానించినారు అనంతరం మహేష్ వర్మ మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు చైతన్యం అయ్యారని రానున్న బీసీ పార్టీలో పనిచేసేందుకు వివిధ పార్టీల కీలక నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ నెల 17 వ తేదీన తీన్మార్ మల్లన్న సారధ్యంలో ప్రకటించనున్న బీసీ ల పార్టీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని, మన రాజకీయ వాటా, హక్కులను, విద్యా, వైద్యం, సత్వర న్యాయం ప్రజలకు అందేవిధంగా పని చేసేందుకు బీసీ పార్టీ జెండాను ఎత్తుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీసీ పార్టీ పోటీ చేయబోతుందని, అగ్రవర్ణాల నాయకులకు ప్రజలు తమ ఓటుతోనే బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైనా అగ్రవర్ణాల నాయకులకు ఊడిగం చేస్తున్న బీసీలు సోయికి రావాలని, మన సొంత పార్టీ జెండాను పట్టుకోవాలని పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికార సాధనలో పార్టీలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు. వచ్చేది బీసీల రాజ్యమే అని స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న సారధ్యంలో బీసీ ల పార్టీ ప్రకటిస్తున్న సందర్భంగా మంచిర్యాల జిల్లా నుండి ప్రతి ఒక్కరు బీసీ పార్టీ ప్రారంభోత్సవానికి స్వచ్ఛందంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మూడు నియోజకవర్గాల్లోని బీసీల, బహుజనుల ఐక్యతను చాటే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలో బీసీల పార్టీ సత్తా చాటుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ జిల్లా మహిళా నాయకురాలు పుట్ట లావణ్య, చిరంజీవి, తిరుపతి, ఠాకూర్ సుశీల్ కుమార్, సంగీత దాస్యపు దీపక్ కుమార్, పడాల శివతేజ మద్దతు తెలిపినారు

## చెరువు కొమ్ము తండా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా భూక్య రవీందర్







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 12 సెప్టెంబర్ 2025. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ చెన్నారావుపేట మండలం చెరువు కొమ్ము తండా లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు, చెరువు కొమ్ము తండా గ్రామ అధ్యక్షులుగాలి భూక్య రవీందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొమ్ము తండ గ్రామ అధ్యక్షులుగాభూక్య రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్కోర్ర ముస్తా నాయక్,బోడ శ్రీను,ఉపాధ్యక్షులుగాబోడ రెడ్డి,వాంకుడోత్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా భూక్య వస్రామ్ ,కార్యదర్శిగాజిభూక్య రవి,కోశాధికారిగాజిబోడ బాలు లను నియమించడం జరిగింది. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ ,మాజీ ఎంపిటిసి రమ బాయి, మైబుసింగ్ రాథోడ్ , మండల ఉపాధ్యక్షుడు ఈర్య నాయక్, మండల కార్యదర్శులు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న ,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాస్కర్ ,మైనారిటీ సెల్ అధ్యక్షుడు అమిరుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్ ,భూక్య సుమన్ నాయక్, కుర్ర సుమన్ ,బోడ రాందాస్ ,వాంకుడోతు స్వామి , భూక్య బాబు ,భూక్య సుధాకర్ ,భూక్య రాజు ,సేవ్య ,బోడ హనుమ ,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల కేంద్రంలో చౌక ధరల దుకాణాలను తనిఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్:



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో శుక్రవారం ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు పలు చౌక ధరల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు .కొందరు డీలర్లు రేషన్ బియ్యం బదులుగా లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చి వారే కొనుగోలు చేస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని డిటి రఘునందన్, అధికారులు తెలిపారు. ఈ తనిఖీలు ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్ ,విజిలెన్స్ అధికారులు యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## మంథని దేవుని పల్లి రోడ్డును పరిశీలించిన మంత్రి సీతక్క





కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లాలో క్రిందటి నెలలో కురిసినటువంటి భారీ వర్షాలకు గాను రోడ్లకు భారీ నష్టం జరిగినందున రోడ్ల పునరుద్ధరణ లో భాగంగా ఈరోజు జరిగినటువంటి తనిఖీ లో పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డును పరిశీలించిన పిఆర్ మంత్రి సీతక్క గారు గవర్నమెంట్ అడ్వైజర్ శ్రీ షబ్బీర్ అలీ మరియు సి ఈ పి ఆర్ సమత గారు. ఇందులో భాగంగా పి ఆర్ ఈ ఈ దుర్గాప్రసాద్ గారు డిప్యూటీ ఈ ఈ స్వామి దాసుగారు పాల్గొన్నారు.

## పాఠశాల నూతన చైర్మన్ గా బేరి లావణ్య సాయి కుమార్ యాదవ్.





ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన చైర్మన్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 12: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్దగొట్టిముక్కుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన చైర్మన్ గా బేరి లావణ్య సాయికుమార్ యాదవ్ ఎంపిక కావడం జరిగింది. పాఠశాల ఆవరణంలో కొందరు ఆకతాయిలు రాత్రి సమయంలో మద్యం సేవిస్తూ, మద్యం సీసాలు, ఆవరణంలో వదిలేస్తున్న విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకొని, పాఠశాలను సందర్శించి, ఆకతాయిలపై తగు చర్యలు తీసుకుంటామని పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థుల చదువులపై విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. భారీ వర్షాలు నేపథ్యంలో శిధిలావస్థకు చేరుకున్నటువంటి పాఠశాల భవనాన్ని మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ ను పాఠశాల చైర్మన్ స్వయంగా కలిసి పాత భవనాన్ని కూల్చివేసి, కొత్త భవన నిర్మాణానికి సహకారం కావాలని కోరడం జరిగింది.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మండల విద్యాశాఖ అధికారి, సోమవారం రోజున పాఠశాలను సందర్శించి, జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలుపుతానని హామీ ఇవ్వడం జరిగింది.




వెంకటాపురం సెప్టెంబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండల,కేంద్రంలో గత కొన్ని రోజులుగా కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి. చిరు వ్యాపారస్తుల కాయగూరలు పండ్లు పట్టుకొని పోయి బీభత్సం సృష్టిస్తున్నాయి. అడ్డం వచ్చిన ప్రజలపై దాడులు చేస్తున్నాయి. కానీ సంబంధిత అధికారులు ఎవరు ఈ కోతులని పట్టి అభయారణ్యాలలో వదిలేయాలని గ్రామస్తులు పార్టీ నాయకులు ఎన్నిసార్లు చెప్పిన ఫారెస్ట్ సిబ్బంది పట్టించుకోవడంలేదని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి ధ్యానం వాసు, కోకిల శ్రీను, కట్ల చారి, తోట సమ్మయ్య, మరి కొంత మంది వెంకటాపురం మండల పార్టీ సభ్యులు వెంకటాపురం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీస్ కి వచ్చి ఆఫీస్ సిబ్బందికి ఈ కోతులను బంధించి సురక్షిత ప్రాంతాలలో వదిలిపెట్టాలని ప్రజల మీద దాడులు చేయకుండా అరికట్టాలని వెంకటాపురం ఫారెస్ట్ అధికారులకు,సిపిఐ (ఎం) పార్టీ వెంకటాపురం తరపున డిమాండ్ చేస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం13 సెప్టెంబర్2025



# వనవాసి కళ్యాణ పరిషత్ నందు ప్రశిక్షణ తరగతులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వనవాసి కళ్యాణ పరిషత్ గిరిజన విద్యార్థుల కోసం గ్రామాలలో ఏకోపాధ్యాయ పాఠశాలలను ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటు పడుతుంది. ఏకోపాధ్యాయ పాఠశాలలు నడుపుతున్న ఆచార్యులకు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం నందు రెండు రోజుల ప్రశిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర జిల్లాస్థాయి ప్రముఖులు విచ్చేసి ఏకోపాధ్యాయ ఆచార్యులు విద్యార్థులకు ఎలా బోధించాలి అనే అంశాలపై ఆచార్యులకు శిక్షణ ఇచ్చారు.తెలంగాణ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశా లత సామాన్య జ్ఞానం సంస్కార జ్ఞానం అంశాలపై ఆచార్యులకు శిక్షణ ఇచ్చారు. తదుపరి విద్యా విభాగ్ ప్రముఖ్ సున్నం రాజేష్ ఈ మాసంలో విద్యార్థులకు ఆటపాటల ద్వారా ఏ ఏ అంశాలను ఎలా బోధించాలో వివరించారు.జిల్లా సంఘటనా మంత్రి కొరం రామారావు రికార్డ్స్ రాసే విధానం మరియు ప్రతినెల మండల జిల్లా ప్రఖండలు వారి వారి పర్యటన వివరాలను నెల ఆఖరి లోపు తెలియాలని అన్నారు.ఆచార్యులు ప్రశిక్షణా తరగతులకు చర్ల మండలం నుంచి ఐదుగురు ఆచార్యులు వెంకటాపురం నుండి ఒక్కరు దుమ్ముగూడెం మండలం నుంచి అయిదుగురు మరియు ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు.తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 12/ కొత్తగూడెం: సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో భాగంగా, పెనుబల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12, 2025న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది.ఈ శిబిరంలో చక్కెర వ్యాధి, బీపీ, గుండెకు సంబంధించినవి, ఊబకాయం మరియు కాలానుగుణ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.సింగరేణి మెయిన్



హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహనా మరియు వారి బృందం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. మొత్తం 130 మందికి ఆరోగ్య సమస్యలను నిర్ధారించి, వాటి నుండి ఎలా కాపాడుకోవాలో తగు సూచనలు, సలహాలు అందించారు. అలాగే వారికి అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండీ. ఖలీల్ అహ్మద్, ఏఐటీయూసీ యూనియన్ ఫిట్ సెక్రటరీ ఎం.ఆర్.కే. ప్రసాద్, ఐఎన్‌టీయూసీ యూనియన్ ఫిట్ సెక్రటరీ గోపు కుమార్, పెనుబల్లి గ్రామ సెక్రటరీ కే. కార్తీక్, గ్రామస్తులు మరియు వైద్య సిబ్బంది హాజరయ్యారు.




# ఉపాధి హామీ పథకంలో ఇసుకమేటల పనుల ప్రారంభం

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి కరుణాకర్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు 04.09.2025 నాడు లింగంపేట్ మండలంలోని బురిగిద్ద తాండ లో తీవ్ర వర్షాల కారణంగా పంట పొలాల్లో వచ్చిన ఇసుకమేటల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడం జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వ ఆదేశానుసారం లింగంపేట్ మండలంలోని బురిగిద్ద తండాలో ఇసుకమేటలకు గురైన ముగ్గురు రైతులు సబవత్ రవీందర్, దేగవతలక్ష్మి, కోడూరి ఆంటోనీ గార్ల పంట పొలాలలో చేరిన ఇసుకమేటలను ఉపాధి హామీ పథకంలో భూమి అభివృద్ధి పనుల క్రింద ఆ యొక్క ఇసుకమేటులను తొలగింపు కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఇట్టి పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం సురేందర్ గారు సందర్శించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో లింగంపేట్ ఎంపీడీవో నరేష్, ఏపీవో నరేందర్, ఈసీ రాజు, ఎఫ్ఎ తదితరులు హాజరు కావడం జరిగింది.

# సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతి

వలిగొండ సెప్టెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ మండల కార్యదర్శి సిరిపంగి స్వామి మాట్లాడుతూ సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావని ఆయన



మరణం సిపిఎం ఉద్యమానికి కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడు అని ఆయన కొనియాడారు సీతారాం ఏచూరి ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గర్దాస్ నరసింహ కందడి సత్తిరెడ్డి కొండే కిష్టయ్య దుబ్బలింగం దొడ్డి బిక్షపతి సిరిపాంగి శ్రీరాములు రాధారపు మల్లేశం వేముల లక్ష్మయ్య శీలం ఇందిరా కర్నాటి మచ్చరాని బాలశంకర్ బొడ్డు శంకర్ భీమ్రాజ్ రేపకు ముత్యాలు కందుల మత్తగిరి కొరగోని మహేష్ వేముల నాగరాజు బుగ్గ ఉదయ్ శోభ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడి గ్రామంలో కామారెడ్డి ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పాలసీ చెక్కు అందజేత

కామారెడ్డి. ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలోని ఈరోజు గ్రామ పంచాయతీ సిబ్బందికి గత సంవత్సరం గ్రామ పోస్ట్ ఆఫీస్ లో గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇండియ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వారి పాలసీ తీసుకోవడం



జరిగింది గ్రామపంచాయతీ సిబ్బంది గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు గ్రామ పంచాయతీ సిబ్బంది వాటర్ మెన్ భూమయ్య పోస్ట్ ఆఫీస్ లో పాలసీ తీసుకున్నారు అతను ఐదు నెలల కిందట వాటర్ ట్యాంక్ నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో కాలు విరిగింది వారికి పోస్ట్ ఆఫీస్ లో పాలసీ క్లెయిమ్ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలోకామారెడ్డి ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎంపీడీవో అతని కుటుంబంకు చెక్కు అందజేయడం జరిగింది మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోస్ట్ ఆఫీస్ పాలసీ తీసుకోవాలని అన్నారు ఆరోగ్య సమస్యలు ఎలాంటి అపాయం జరిగిన పాలసీ బాగుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో ఎం సి.రాణి కామారెడ్డి ఇండియన్ పోస్ట్ బ్యాంక్ కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ కవిత బ్రాంచ్ మేనేజర్ అభిమన్యు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు గ్రామ కార్యదర్శి దుబ్బాక కల్పన గ్రామ పెంటయ్య అశోక్ సంతోష్ డోకోటి సుదర్శన్ రావు గైని శోభ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుచేయాలి

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 12/ కొత్తగూడెం: జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు శిధిలావస్థకు వచ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ శ్రీధర్ కు సమస్యలుతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ అజిత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు అర కోర వసతులతో నడుస్తున్నాయని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వాలు ప్రగడ్బాలు పలుకుతూనప్పటికీ వానకు వలవల ఎండకు విలవిలాడుతున్న చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగనీ, భవనాలను, పాఠశాల వాతావరణాన్ని పట్టించుకోకుండా విద్యకు మెరుగయ్యే ఏ వసతుల్ని అందించే దాంట్లో కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ చూపటం లేదని అజిత్ అన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఒక నిర్దిష్టమైన నివేదికను అందించాలని ఎంఈఓలు, డిఈఓ ప్రభుత్వ విద్యారంగాని బలోపితం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ ఇనపల్లి పవన్ సాయి వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ నాజిర్ తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని అన్ని గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:12:: మద్దూరు న్యూస్::ముస్త్యాల 132.33 కేవి సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏ.ఈ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మద్దూరు మండలంలోని అన్ని గ్రామాలలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్



సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలియజేశారు. మరియు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సింగిల్ ఫేస్ కరెంట్ మాత్రమే ఉంటుందన్నారు, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అచ్చంపేట ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయులు కాట్రావత్ తుకారం నాయక్, మోతిలాల్ నాయక్, లాలూ నాయక్ లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి



హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ వెల్గటూర్ మండలం ముత్తునుర్ గ్రామానికి చెందిన సంగ శరత్ కుమార్ వయస్సు ఇరవై మూడు సంవత్సరాల తండ్రి: చంద్రయ్య పెరిక కులము చెందిన యువకుడు డిగ్రీ మధ్యలో మానేసి గత సంవత్సరం క్రితం హార్వెస్టార్ కొనుగోలు చేసి నడుపుకుంటు జీవనం సాగిస్తున్నడు గత సంవత్సరం నుండి ఛాతి నొప్పి తో బాధపడుతూ పలుమార్లు హాస్పిటల్ వెళ్లి మందులు కూడ వాడుతూన్నాడు అయిన కూడా తగ్గకపోవడం తో జీవితం పై విరక్తి చెంది మధ్యాహ్నం 12 గంటల



సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల పైపు కి చీరతో ఉరి వేసుకొని చనిపోయాడు అని మృతుడు తల్లి సంగా రాజేశ్వరి పిర్యాదు మేరకు ఎస్ ఐ ఉమా సాగర్ కేస్ నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి దర్యాప్తు చేయనైనది

# సబ్ జూనియర్ కబడ్డీ సెలెక్షన్లు సెక్రటరీ గుజ్జుల కరుణాకర్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి కేంద్రంలోని ట్రినిటీ ప్రైమరీ స్కూల్‌లో సబ్ జూనియర్ కబడ్డీ బాలబాలికల ఎంపిక కోసం సెలెక్షన్లు ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడనున్నాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ గుజ్జుల కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనదలచిన క్రీడాకారులు 30-11-2009 తర్వాత జన్మించి ఉండాలని, తమ వర్జినల్ ఆధార్ కార్డు తీసుకురావాలని



సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25 నుంచి 28 వరకు నిజాంబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో మెరువాలని ఆయన ఆకాంక్షించారు. వివరాలకు 9908133143 సంప్రదించవచ్చని వెల్లడించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ
## ఆధ్వర్యంలో దశాబ్ది జెండా ఆవిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమము అంగరంగ వైభవముగా జరిగింది సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ చేతుల మీదగా జెండా ఆవిష్కరించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక న్యాయం రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా దశాబ్ద కాలంగా లంబాడి,బంజారాల మనుగడ సాధనకై పోరాడుతున్న సంఘం సేవాలాల్ సేన. ఆనాడు సంత్ శ్రీ తపస్వి రామరావు మహారాజ్ చేతుల మీదగా ఆవిర్భావించి యుద్ధానికి సిద్ధం కండి అని చేతిలో ఆయుధం ఇచ్చి ఆశీర్వదించినటువంటి మహానీయుడి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై, అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ నేటికీ పది సంవత్సరాలు కావస్తుంది. ఈ దశాబ్ద కాలంలో లంబాడి గిరిజన హక్కుల సాధనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించుకుని ప్రతి బంజారా బిడ్డల స్థితిగతుల గురించి సామాజిక ఆర్థిక రాజకీయ కోణంలో ఎప్పటికప్పుడు వారిని సమీకరించి ఓటు చైతన్యం, రాజకీయ చైతన్యంలి పరచడంలో అలసట లేకుండా ముందడుగు వేసి ఎన్నో ఫలితాలను సాధించి జాతికి అంకితం చేయడం జరిగింది.స్వతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ.అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి,బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదు.ఈ దశాబ్ద కాలంలో చేసినటువంటి పోరాటా ఫలితం రేపటి రూపానికి మరో మార్గదర్శకంగా ఉండాలనే ఆలోచనతోటి ఈ రాష్ట్రంలో ఉన్నబడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పూరించాలనే సంకల్పంతోముందుకు కదులుతున్నాం అని అన్నారు అదేవిధంగా సేవాలాల్ సేన దశాబ్ది జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ వివిధ సంఘాలు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గూగులోత్ రాజేష్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బానోతు లాల్ సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రమేష్ నాయక్, జగదంబ ప్రజా సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేవల శ్రీ, శంకర్ సాదు,బంజారా సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, భారతీయ బోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ నాయక్,ఉద్యోగ సంఘ నాయకులు టీజీ టి ఎఫ్ టి రమేష్ నాయక్ హత్తి రామ్ నాయక్ తదితర సంఘాలు వారి యొక్క పూర్తి మద్దతును ఈ కార్యక్రమానికి తెలియజేశారు.వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సేవాలాల్ సేన ఉద్యమాభి వందనాలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కాకార్యదర్ రేఖ్య నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్, టి టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్,గుగులోతు శ్రీను నాయక్,పూర్ణ చందర్ , బానోతు శ్రీనివాస్ ,సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కేశవ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు మాలోతు అశోక్ నాయక్,జానకిరామ్ నాయక్,మోహన్ నాయక్,పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్,టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక సెప్టెంబర్ 12 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ. అక్టోబర్ 26,27 తేదీలలో దేవరకొండ పట్టణంలో జరగబోయే సిఐటియు నల్గొండ జిల్లా 10వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.శుక్రవారం దేవరకొండ సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం ఎరుకల నాగరాజు అధ్యక్షతన స్థానిక టిటిడి కళ్యాణ మండపం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నిర్మించిన చరిత్ర సిఐటియు ఉందని అన్నారు. ఐక్యత పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన సిఐటియు నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని సమరశీల ఐక్య ఉద్యమాల బాట పట్టించిందని అన్నారు.దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం వందేళ్ళ క్రితం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే కుట్రకు పోనుకుందని విమర్శించారు.కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత ,పర్మినెంట్, పీఎఫ్, ఈఎస్ఐ, పని గంటల హక్కుల కోసం పోరాడుతుంటే ఉన్న హక్కుల్ని కాలరాసే కుట్రలు మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఈ జిల్లా మహాసభల్లో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం రూపొందించనున్నామని అన్నారు.మహాసభలను జయప్రదానికి దేవరకొండ ప్రజానీకం అన్ని రకాలుగా సహకరించాలని కోరారు.అనంతరం నూతన మండల కన్వీనర్ ఎండి రహీంను ప్రకటించారు. సమావేశంలో యూనియన్ ల నాయకుల ఓడపల్లి యాదగిరి, రైతు సంఘం నాయకులు బిజిలి లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేష్, పుష్పలత, ఐద్వా నాయకురాలు జ్యోతి, నాయకులు సిహెచ్ ముత్యాలు, ఇద్దయ్య,ఆంజనేయులు, కే ముత్యాలు, లక్ష్మయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చర్లమండలంలో బయో మందుల విక్రయాలు. ముసలి సతీష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పురుగుల మందు దుకాణాలల్లో బయోమందుల విక్రయాలు అధికంగా జరుగుతున్న కారణం రైతాంగం మొత్తం నష్టపోతుందని వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నష్టపోతే మాకేంటి మీరు బయో మందులు అమ్ముకోండనీ వ్యవసాయ శాఖ అధికారులే సపోర్ట్ చేస్తున్నారని వారు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 26 పంచాయతీలు కలిగిన అతి పెద్ద ఏజెన్సీ ఆదివాసీ మండలం చర్ల మండలం అని ఈ మండలంలో ఎక్కువగా రైతులు మిర్చి వరి పత్తి సాగు చేస్తుంటారని అమాయక నిరుపేద రైతులను దృష్టిలో ఉంచుకొని అధికంగా చర్ల మండలంలో భారీగా పురుగుల మందుల షాపులు వెలిశాయని అమాయక రైతులను చూసి బయో మందులను వారికి అంటగడుతున్నారని వీటిని కొంటున్న రైతులు భారీగా నష్టపోతున్నారని వారన్నారు.వ్యాపారాలు తెస్తున్న బయో మందుల ధర 300 నుండి 1500 వరకు అధిక ధరలకు అమ్ముకోని సొమ్ము చేసుకుంటున్నారని ముసలి సతీష్ మండిపడ్డారు.అతి తక్కువ కాలంలోనే వ్యాపారులు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని చర్ల మండలంలో వ్యాపారులు లాభ సాటిగా మారటంతో పురుగుల మందుల షాపులు పుట్టగొడుగుల్లా పుడుతున్నాయని వ్యాపారాలు లాభసాటిగా సాగుతున్న కారణంగా కనీసం రైతులకు రషీదులు కూడా ఇవ్వడం లేదని రోడ్లమీద ఉన్న దుకాణాలలో వివరాలు వెల్లడించడానికి బోర్డులు కూడా పెట్టడం లేదని దీనిపైన అనేకసార్లు ఫిర్యాదులు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రభుత్వ నిబంధనలను మొత్తం తుంగలో తొక్కుతున్నారని వారన్నారు పైగా వ్యాపారులకే వత్తాసు పలుకుతున్నారని ప్రతి నెల చేయాల్సిన తనిఖీలు వ్యవసాయ శాఖ అధికారులు చేయడం లేదని తక్షణమే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ స్పందించి పురుగుల మందు షాపుల మీద చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని కనీస పెట్టుబడులు కూడా రాక అప్పుల్లో కూరకపోయి రైతులు ఆత్మహత్యలు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని అధికారుల బాధ్యత వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తా ఉన్నాం.లేనియెడల రైతులందరికీ ఐక్యం చేసుకొని రైతు ఉద్యమాల్ని కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాం.

## శాపంగా మారిన జీవో నెం 2 ను రద్దు చేయాలి.



ఎమ్మార్పియస్ ఉద్యోగ సంఘాల ప్రతినిధి తుప్పలి ఆనంద్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ ఉద్యోగ సంఘాల ప్రతినిధి తుప్పలి ఆనంద్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న ఎస్సీ,ఎస్టి ఉద్యోగ ఉపాధ్యాయుల పదోన్నతుల యందు " అడక్యసి " జీవో నెం 2 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబర్ 2 లోని (4) ఎ పాయింట్ అడ్డం పెట్టుకొని,ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన పదోన్నతులు రాకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసినరు.అదేవిధంగా మెరిట్ లో పదోన్నతులు పొందిన వారిని రిజర్వేషన్లలో చూపిస్తూ,ఎస్సీ 15 శాంతం,ఎస్టిలు 10శాంతం మొత్తం పోస్టులలో 25శాంతం కంటే ఎక్కువగా ఉండకూడదు అనే నిబంధన విధించినారని సూచించారు.దాని వలన వందల సంఖ్యలో గెజిటెడ్ హెడ్మాస్టర్స్, స్కూల్ అసిస్టెంట్స్,పియస్ హెచ్ఎం పోస్టు ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులు చాలా వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసినారు. ప్రభుత్వం తక్షణమే జీవో ఎంఎస్ 2 ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసినారు.

## -కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన...



-ఖాన్ అకాడమీ సౌజన్యంతో ఈ విద్యా సంవత్సరం నుండి, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 ( ప్రజా గొంతుక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ తరగతుల బోధన ద్వారా ప్రభుత్వ బడులలోని విద్యార్థులకు కూడా ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్య పొందే అవకాశాలనువినియోగించుకోవాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు నరేష్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమరవాయి నందు జరిగిన గద్వాల్ మరియు మల్దకల్ మండలాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల సమావేశంలో ఖాన్ అకాడమీ కంటెంట్ ఉపయోగించే విధానం పై ఉపాధ్యాయులకు ప్రత్యక్షంగా అనుభవ పూర్వక శిక్షణను రిసోర్స్ పర్సన్ లు భాస్కర్ పాపన్న, అక్షితుడు మరియు ప్రదీప్ కుమార్ లు ఇచ్చారు. గణిత మరియు సైన్స్ విషయాలలో ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ట్ లో నెలకు కనీసం 2 గంటలు డిజిటల్ తరగతుల ద్వారా ఐఎఫ్ పి ప్యానెల్ బోర్డ్ లు మరియు కంప్యూటర్ లను ఉపయోగించి నాలుగు అంశాలలో నేర్చుకొనే అవకాశాన్ని కల్పించాలన్నారు. వారి వారి పాఠశాలల్లో విద్యార్థులు భౌతిక శాస్త్రంలో ఏ యే స్థాయిలలో ఉన్నారో సమీక్షించి, చర్చించి మెరుగైన స్థాయిలు పొందడానికి చేపట్టవలసిన కార్యక్రమాల గురించి ప్రణాళిక చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాధిక, విజయలక్ష్మి, నరసింహా రెడ్డి, ప్రతాప్ రెడ్డి, క్రాంతి కుమార్, రవి కిరణ్ మొదలగు వారుపాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగంలో ఎదగాలి



ఫ్యాషన్స్ కిడ్స్ వేర్ ను ప్రారంభించిన ప్రహ్లాద్ రావు.కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో నూతన ఫ్యాషన్స్ మెన్స్, లేడీస్,కిడ్స్ వేర్ షాపును రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించి ఎదగాలని సూచించారు.షాపు యజమాని స్వామి అతిథులను ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మ్యకల యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు వెన్నచెడు రాజు,సీనియర్ నాయకులు అన్నసారం శ్రీశైలం,బోయిని భీమయ్య,ఓబిసి మెర్చ మండల అధ్యక్షులు చలివేంద్ర మహేష్,శక్తి కేంద్ర ఇన్చార్జి బాయికాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం13 సెప్టెంబర్2025

# సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, కామ్రేడ్ సీతారం ఏచూరి కి, ఘన నివాళి:

సత్తుపల్లి సెప్టెంబర్ 12, ప్రజా గొంతుక న్యూస్ :సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, జాతీయ ప్రధాన కార్యదర్శి, సీతారం ఏచూరి కి,సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్. సీతారాం అమరజీవి కామ్రేడ్.సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.స్థానిక సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి శీలం సత్యనారాయణ రెడ్డి. పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరంసభలో రావుల రాజబాబు అధ్యక్షతన జరిగినది.సిపిఎం. సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు లు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. నిరంతరం శ్రామిక జీవుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. భారతదేశంలో ఉన్న రాజకీయాలు పెను మార్పులకు గురవుతున్నాయని, కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం చట్టాలను తన ఇష్టం వచ్చినట్టు మార్చుతూ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థలన్నిటిని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అమ్మటానికి పావులు కదుపుతోందని, ఈ చర్యలను ప్రజలంతా ఐక్య పోరాటాలతో అడ్డుకోవాలని ప్రజా వ్యతిరేక విధానాలను బలవంతంగా అమలు చేస్తే ఏమవుతుందో మన చుట్టుపక్కలున్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల పరిస్థితిలను ప్రధాని మోడీ పరిశీలించాలన్నారు. ప్రజలను తిప్పలుపెట్టే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పార్లమెంట్లో గొంతెత్తి నినదించడమే కాకుండా, తన వాదనా పటిమతో ప్రత్యర్థి నాయకుల మెప్పును పొందిన గొప్ప దార్శనికు డు సీతారాం ఏచూరి ప్రపంచంలో అన్ని పార్టీలు గుర్తించిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అని అన్నారు. అన్ని పార్టీల నాయకులు సైతం అభిమానించే వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం రావడంలో ప్రముఖపాత్ర వహించారని చెప్పారు. అభ్యుదయ భావాలు, విప్లవ పోరాటాల కలబోత ఏచూరి అని కొనియాడారు. బిజెపి అనుసరిస్తున్న వైఖరులను ధైర్యంగా ఎదుర్కొని ఇండియా బ్లాక్ ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. మతోన్మాద బిజెపితో దేశానికి ప్రమాదం ఎలా పొంచి ఉందో అందరికీ తెలియజేశారన్నారు. ఏచూరి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు, చావా రమేష్, మోరంపూడి వెంకట్రావు ఓలేటి శ్రీహరి, గుదే రాము, వలి,భాస్కర్, జిలాని, రామకృష్ణ వెంకన్న, మహిళా సంఘం నాయకులు చెరుకు రత్నకుమారి ,పు%ష్ట%ష్పవల్లి, రత్నం, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు

– జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అమరవాయి, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 ( ప్రజా గొంతుక):మాతృభాషలో ప్రావీణ్యం సంపాదించ డమే కాకుండా జాతీయ భాష అయి నటువంటి హీందిపై అవగాహన ఏర్ప రచుకొని కనీస పరిజ్ఞానాన్ని సంపాదిం చాలని, మాట్లాడడానికి నేర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి గ్రామంలో సెప్టెంబర్ 14 జాతీయభాష హిందీ దినోత్సవ సందర్భంగా వేడుకలను ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. సుమారు 90 కి పైగా ప్రదర్శనలను హిందీ ఉపా ధ్యాయురాలు సరిత గారి మార్గద ర్శకత్వంలో విద్యార్థులు హిందీలో ప్రదర్శించి వివరించారు. హిందీ భాష ప్రాధాన్యతను గురించి ఉపన్యాస పోటీలు, నృత్యాలు నిర్వహించి విజేతలకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు ఉన్నారు.

# స్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులకుశంకుస్థాపనచేసినఎమ్మెల్యే,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం సెప్టెంబర్ 12,అభివృద్ధి అనగానే గుర్తుకొచ్చేది రామచంద్రపురం డివిజన్ అని పటాన్చెరు ఎంఎల్ఎ గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అందులో భాగంగా స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ



సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామచంద్రపురం లో ఉన్న స్మశానవాటికలో సీసీ రోడ్లు,వెయిటింగ్ హాల్,బార్బర్ షెడ్,ధోబి ఘాట్,గ్రీనరీ,కాంపౌండ్ వాల్ కొరకు సుమారు 1.98 కోట్లు దశల వారీగా మంజూరు అయిన సందర్భంగా ఈరోజు పటాన్చెరు ఎంఎల్ఎ మహిపాల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.అనంతరం ఎంఎల్ఎ,కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి హామీ అమలు కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందనితెలిపారు.వారితో ఇంజనీరింగ్ ఈఈ సురేష్,డిఈ కృష్ణవేణి,ఎస్ఎస్ కేశవులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు,కార్యకర్తలు.

## సిపిఎం,జాతీయ ప్రధాన కార్యదర్శి,కామ్రేడ్ సీతారాం ఏచూరికి,నివాళులర్పించిన,

జిల్లా కమిటీ సభ్యులు: జాజిరి శ్రీనివాస్ :సత్తుపల్లి సెప్టెంబర్ 12, ప్రజా గొంతుక న్యూస్ :మార్క్సిస్టు మేధావి, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు. సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి.మొదటి వర్ధంతి.సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో, గంగారం ప్రజాసంఘాల




కార్యాలయంలో కువారపు లక్ష్మణరావు అధ్యక్షతన, సమావేశం,జరిగింది. ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, సీతారాం ఏచూరి మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్న గొప్ప సైద్ధాంతిక వేత్త అని అన్నారు. భారతదేశం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం గుర్తించగలిగిన గొప్ప నాయకుడిగా ఎదిగారు. ఎంతటి సమస్యనైనా ఇట్టే సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా వివరించగల నైపుణ్యం ఉన్న మేధావి అని అన్నారు.బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఏర్పాటు అయిన ఇండియా వేదిక ఏర్పాటులో కీలకపాత్రను పోషించారు. వామపక్షాల ఐక్యతను విశేషమైన కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు అయినంపూడి సనందరావు, కొత్తపల్లి రఘు, కావూరి వెంకటేశ్వరరావు, బండి వేలాద్రి, పోలాసి భాగ్యమ్మ, దేవల్ల రామారావు, బెజవాడ లక్ష్మీనారాయణ, పొదిలి సత్యం, వెంకటలక్ష్మి,కొలికపోగు రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలు పరిశుభ్రంగాఉంచుకోవాలి

మండల వైద్య అధికారి కిరణ్ కుమార్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ మోడల్ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్ ను మండల వైద్య అధికారి కిరణ్ కుమార్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ముఖ్యంగా హాస్టల్ పరిసరాలలో గడ్డి పెరగకుండా స్ప్రే చేయించాలని తెలిపారు.అదేవిధంగా పరిసరాల ప్రాంగణంలో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.తద్వారా డెంగీ, మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధుల నుండి ఆరోగ్యం కాపాడుకోవచ్చునని సిబ్బందికి ముఖ్యగా సూచనాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,హాస్టల్ సిబ్బంది, ఉన్నారు.




# గుర్రంపోడు మండల కేంద్రంలో సెప్టెంబర్ 14న ఉచిత మెగా వైద్య శిబిరం.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలో గుండె,మెదడు,గ్యాస్ట్రో,లివర్, ఊపిరితిత్తుల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఈనెల 14వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో డాక్టర్స్ ఫౌండేషన్ మరియు నల్గొండ రివర్ నిమ్స్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిమ్స్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ వీరారెడ్డి తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఈసీజీ,బిఎండి, నరాల పరీక్ష,లిఫిడ్ ప్రొఫైల్,షుగర్ పరీక్ష,శరీర నిర్మాణ విశ్లేషణ కండరాల బలం అంచనా పరీక్షలు ఉచితంగా చేస్తామని,సాధారణ రోగులకు మందులు పంపిణీ చేస్తామని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. గుర్రంపోడు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుర్రంపోడు మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా,మాజీ ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య,ఆర్ఎంపీ వైద్యుడు వద్దిరెడ్డి సురేష్ రెడ్డి కోరారు.

# మల్లన్న చిన్న మాటులో మట్టి నింపివేతపై ముదిరాజ్ కులస్తుల ఆందోళన

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యకులు మంద కొమురయ్య శుక్రవారం ముదిరాజ్ కులాస్తులతో కలిసి ఓదెల మల్లికార్జున స్వామి గుడి ఈ ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు మంద కొమురయ్య మాట్లాడుతూ, ముదిరాజ్ ల నాలుగు వందల కుటుంబాలు ఈ "మల్లన్న చిన్న మాటు" మీదనే ఆధారపడి బతుకుతున్నామని అన్నారు. ఇప్పుడు ఈ మల్లన్న చిన్న మాటు లో మట్టి నింపి మాటును ధ్వంసం చేస్తు ముదిరాజ్ కులస్తులకు అన్యాయం చేస్తున్నారు. గతంలో కూడా మట్టినింపారని ఈ విషయంపై ఇంతక ముందు





కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ మళ్లీ ఇప్పుడు కూడా " మల్లన్న చిన్న మాటు" లో మట్టి నింపారని తక్షణమే ఈ మట్టిని తీసివేసి ముదిరాజ్ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మా జీవనోపాధికై ఈ చిన్న మల్లన్న మాటు లో రెండు లక్షల రూపాయల చాప పిల్లల పోసామని మీరు ఈ మట్టిని వేస్తుంటే తక్షణమే చేప పిల్లలు మరణించే ప్రమాదం ఉంది ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు మా ముదిరాజ్ కులాస్తులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే మట్టి తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షులు మంద కొమురయ్య ఉపాధ్యక్షులు పెండం రాములు కార్యదర్శి తూడి సురేష్ డైరెక్టర్లు పిట్టల రవి పసెడ్ల స్వామి తూడి రాజయ్య పోచవేణి విజ్జిగిరి సభ్యులు గరిగంటి శేఖర్ మంద ధనుంజయ కుక్కల కృష్ణ తూడి శంకర్ పిట్టల నర్సింగం అంజి రాజయ్య మధునయ్య దస్తగిరి సాయిలు అనుదీప్ చందు తిరుపతి కుమార్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




# తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో, తాసిల్దార్ కు వినతిపత్రం ధర్నా:

సత్తుపల్లి సెప్టెంబర్ 12, ప్రజా గొంతుక న్యూస్: తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో, సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా. నిర్వహించారు., రైతులకు సరిపడా యూరియాని అందించాలి. తెలంగాణ రైతు సంఘం డిమాండ్. ఎమ్మార్వోకి వినతిపత్రం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో, సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు,సత్తుపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం, ఈ కార్యక్రమం సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి,రావుల రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే రైతులకి ఇచ్చే యూరియాపై సబ్సిడీ ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని భావించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కోటలో యూరియా అని అందించకపోవడం వల్ల కొరత వస్తుందని అన్నారు. అంతేకాకుండా పంట చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు యూరియా%ష% మరియు పటాస్ కలిపి చల్లితేనే ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నప్పుడు యూరియా కొరత వల్ల పంట దిగుబడి కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. యూరియా కొరత వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ప్రతి రైతుకు యూరియా అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది అన్నారు. యూరియా కోసం రైతులు సొసైటీలో వద్ద పడి కాపులు కాయాల్సి వస్తుంది అన్నారు. రైతులు క్యూలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో, రైతు సంఘం నాయకులు మోరంపూడి పాండురంగారావు, రైతు సంఘం మండల అధ్యక్షులు మొరంపూడి వెంకట్రావు రైతు సంఘం జిల్లా నాయకులు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి సర్వేశ్వరరావు, మహిళా సంఘం నాయకులు రత్నకుమారి, పుష్పవల్లి, భాస్కర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి కేంద్రం ఇన్చార్జిల తో జిల్లా అధ్యక్షుడి ముఖాముఖి

గండీడ్ సెప్టెంబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంభారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచనల మేరకు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఈరోజు గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్ రెడ్డి. శక్తి కేంద్ర ఇన్చార్జిలతో ముఖాముఖి నిర్వహించి సంస్థాగతంగా వారికున్న సమస్యలు మరియు ఇక్కడ సేవా పక్షం కార్యక్రమాలు, సంస్థాగత ఎన్నికలు వ్యవస్థీకృతంగా పార్టీ ని బలపరచడం వంటి పలు అంశాలపై అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, జిల్లా కార్యదర్శి హరికృష్ణ యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాఘవేందర్, మీడియా ఇన్చార్జ్ మోహన్ రెడ్డి, జిల్లా కోశాధికారి హనుమంత్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి విజయ లక్ష్మి, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ గణపురం వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఏవి రాములు, మహిపాల్ గౌడ్, మాజీ మండలాధ్యక్షులు ప్రభు నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు,మల్కయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు రవీందర్, ఎస్ సి యువ మోర్చ మండల అధ్యక్షుడు నరసయ్య, ఓబిసి యువ మోర్చా మండల అధ్యక్షుడు బాలయ్య, శక్తి కేంద్రం ఇంచార్జీలు శ్రీనివాస్ గౌడ్, నరేష్ రఘు,నరసింహులు మోహన్ గౌడ్, సంగమేశ్వర్, భద్రేశ్వర్ , రామకృష్ణ, కె. నరేష్, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి:

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం(ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ, చండూర్): సీతారాంఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల కేంద్రంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావి అని ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని



నష్టమని ఆయన అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని, యూపీఏ మొదటి ప్రభుత్వంలో అనేక చట్టాలను సాధించడంలో వాటిని రూపకల్పన చేయడంలో క్రియాశీలకంగా పనిచేసిన మేధావి అని ఆయన అన్నారు. ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం లాంటి చట్టాలను ప్రజలకు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేసిన నాయకుడన్నారు. రాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, మోగుదాల వెంకటేశ, కొత్తపల్లి నర్సింహ,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుంతల మయంగా రోడ్డు.... పట్టించుకోని అధికారులు...

ఎమ్మెల్యే రోడ్డు మరమ్మతుపై చొరవ తీసుకోవాలి మాజీ ఎంపీటీసీ షేక్ అనీఫాగౌస్ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 12 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని కాట్రపల్లి నుండి గంగిరేణి గూడెం రోడ్డు నుండి రేగొండ వరకు వెళ్లే రహదారి గుంతల మయంగా మారి నరకాన్ని తలపించేలా ఉండి ప్రయాణికులకు నరకంగా ఉందని అధికారులు పట్టించుకోవాలని మాజీ ఎంపీటీసీ షేక్ అనీఫా గౌస్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదన చారి కాట్రపల్లి నుండి గంగిరేణి గూడెం వరకు ఒక కోటి 60 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు వేయించడం జరిగిందని కానీ ఇప్పుడు పాలకుల నిర్లక్ష్యానికి గురై కాలిబాటలో కూడా నడవలేకుండా ఉందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కూడా ఎలాంటి స్పందన లేకుండా రోడ్డును అలాగే వదిలేసారని వర్షాల ప్రభావం వలన ప్రయాణికులు నడవకుండా నరకయాతన పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా కనీస రోడ్ల మరమ్మతులు కూడా చేయకుండా, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చురవ తీసుకొని రహదారికి మరమ్మతి చేయించాలని లేనియెడల ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు చేసేటువంటి పథకాలపై రైతులకు నమ్మకం పోయిందని ఒకవేళ స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే కనీసం ఒక సర్పంచ్ ఒక ఎంపీటీసీ కూడా గెల్చుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇకనైనా ఎమ్మెల్యే పట్టించుకుని రహదారి మరమ్మతులు పనులు చేపించి ప్రజలకు ఇబ్బందులకు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజా గొంతుక పత్రిక ప్రభావం ఓదెలలో అక్రమ నిర్మాణం తొలగింపు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొమురె గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఆర్టీసీ బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజా గొంతుక పత్రికలో ఇటీవల ప్రచురితమైన వార్తకు అధికారులు వెంటనే స్పందించారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఓదెల కొమెర ఎల్లమ్మ గుడి వద్ద ఆర్టీసీ బస్సులకు మార్గం ఇబ్బందులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొమెర గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఆర్టీసీ బస్సులకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రధాన రహదారిలో ఒకవైపు విగ్రహం, మరోవైపు జెండా గద్దె నిర్మించిన కారణంగా బస్సులు మలుపు తిప్పడం అత్యంత కష్టసాధ్యమైంది. ఇప్పటికే రహదారి వెడల్పు తక్కువగా ఉండటంతో బస్సులు సురక్షితంగా ప్రయాణించడం సమస్యగా మారింది. బడి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నడుస్తున్న ఓదెల మోడల్ స్కూల్ సర్వీసును కూడా డ్రైవర్లు తీవ్ర రిస్కులో నడపాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు వందలాది మంది ప్రయాణికులు ఈ మార్గంలో బస్సుపై ఆధారపడుతున్నారు. అయితే విగ్రహం మరియు గద్దె నిర్మాణం కారణంగా రాకపోకలు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. ఇలా కొనసాగితే ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని బస్సు రాకపోకలకు అడ్డంకులు తొలగించి, రహదారి విస్తరణకు చర్యలు చేపట్టాలని డ్రైవర్లు, ప్రయాణికులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు సమర్థవంతంగా స్పందించి సమస్య పరిష్కారం చేస్తే ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.

గురువారం మండల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, పరిస్థితిని సమీక్షించారు. శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకుని ఎల్లమ్మ గుడి సమీపంలో అక్రమంగా నిర్మించబడిన ఓ జెండా గద్దెను నేలమట్టం చేశారు. ఈ గద్దె కారణంగా ఆర్టీసీ బస్సులు గ్రామంలోకి రాకపోకలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు డ్రైవర్లు పలుమార్లు ఫిర్యాదు చేయగా, ప్రజా గొంతుక పత్రిక సమస్యను ప్రజా వేదికపై ఉంచి ప్రసారం చేసింది. దీనికి తక్షణమే స్పందించిన అధికారులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ గద్దెను తొలగించారు. రాకపోకలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఎవరైనా అక్రమ నిర్మాణాలకు పాల్పడకూడదని అధికారులు హెచ్చరించారు. ప్రజల సమస్యలను గమనించి వెంటనే పరిష్కరించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది చూపిన చొరవను ఆర్టీసీ డ్రైవర్లు, వాహనదారులు అభినందించారు. సమస్య పరిష్కారమై సౌకర్యం కలిగినందుకు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసి ప్రజా గొంతుక పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.



# పిట్టల ఎల్లయ్యపల్లె పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతి గదులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ సంయుక్తంగా తరగతి గదులను ప్రారంభించారు. చిన్నారుల ప్రాథమిక విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో ఈ తరగతి గదులు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో ఇలాంటి ఫ్రీ ప్రైమరీ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్నారులకు సరైన పునాది వేయడమే లక్ష్యమని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ మాట్లాడుతూ, గ్రామంలో విద్యా అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపించి అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ సంతోష్, ఉపాధ్యాయురాలు సుమలత, ఇళ్ల సుష్మ, పంచాయతీ కార్యదర్శి అమూల్య, అంగన్వాడీ సిబ్బంది మౌనిక, రేణుక, లత, రాజు, కనకయ్య, రమేష్ తదితరులు పాల్గొని ప్రాథమిక విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని తెలిపారు.

## 100 శాతం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు

# గ్రౌండింగ్ పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం100 శాతం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్లు, జిపి బిల్డింగ్స్ అమలు పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100 శాతం గ్రౌండింగ్





అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బేస్మెంట్ స్థాయికి చేరుకున్న ఇండ్ల వివరాలు పోర్టల్ లో నమోదు చేసి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల జరిగేలా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. స్థానిక సంస్థల , గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ -2025 పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజా గొంతుక సెప్టెంబర్ 12 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కమలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు డైలీ వేజ్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో జరుగు నిరవధిక సమ్మె



కు అయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్,పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలుగా పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని కానీ ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారని దీని ఫలితంగా డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గుతున్నాయని డైలీ వేజ్ వర్కర్లకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు. 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలపు వేతనాలు డైలీ వేజ్ వర్కర్లకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్త మోను వల్ల పెరిగిన పని భారనికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని,పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను డైలీ వేజ్ వర్కర్లగా నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులతో పాటుగా కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం,ఐడి కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని,మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్ లందరికీ వేతనంతో కూడిన వారంతపు సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మండల నాయకులు సమ్మె కు సంఘీభావం తెలియజేశారు. డైలీ వేజ్ వర్కర్ల యూనియన్ నాయకులు మోకాళ్ళ వెంకటమ్మ ఊరబెట్టి లక్ష్మి,సడియం పద్మ, జాటోత్ మంగమ్మ,సడియం వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని, డాక్టర్ కాసు వెంకటేశం ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు కాయితి రమేష్



గౌడ్, గడ్డం నరసింహ , మునగాల తిరుపతిరెడ్డి పాలకూరల్ల జంగయ్య గౌడ్ ఉడుగు యాదయ్య గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకానీ మల్లేష్ యాదవ్ దుర్గ కృష్ణ, కట్ట కృష్ణ పోట్టబతిని బాలరత్నం నూనె సహదేవ్ పబ్బతి శేఖర్ గౌడ్ ఎన్నంపల్లి శ్రీకాంత్ రెడ్డి బత్తుల కృష్ణ మునుకుంట్ల వెంకటేశం గౌడ్ గౌడ్ కొయ్యడి స్వామి గౌడ్ ఊర సృజన్ అల్మాస్పేట గౌతమ్ బొంగు వెంకటేశం గౌడ్ వెంకటరమణ గౌడ్ చౌట రవీందర్ గౌడ్ బాతు రాజు సాయి తదితరులు కలవడం జరిగింది.

# ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలి

మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే,జి, జగదీశ్ రెడ్డి ఘనంగా జ్యువెలరీ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఐక్యమత్యంగా ఉంటూ అందరూ కలిసి ముందుకు వెళ్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి,జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం





అంతటి విజయ్ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ప్రతి ఒక్కరు అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తోడ్పాటుగా ఉండాలని అన్నారు. నీకు ఎప్పుడు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు సూర్యాపేట బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారి బుర్లె మధుసూదన్, గౌరవ అధ్యక్షులు గుణగంటి రాములు, అంతటి రాములు, ముఖ్య సలహాదారులు అంతటి కృష్ణ, బోనగిరి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు గుండ ఉపేందర్, బోల్లోజ్ బ్రహ్మచారి, నరేంద్రుని లింగమూర్తి, గుణగంటి సతీష్, అంతటి జానీ, చీకూరి సందీప్, కార్యదర్శులు, సహాయ కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బూర బాల సైదులు, ఉప్పల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం13 సెప్టెంబర్2025

## సాదాబైనామా క్రమబద్దికరణ రైతులపట్ల రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం

కాంగ్రెస్ పార్టీ నాయకులు...... కట్టెబోయిన అనిల్ కుమార్నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:12 రైతంటే శ్రమ, రైతంటే శ్రామిక శక్తి, రైతంటే కష్టాలకి వెనుదిరగని ధైర్యం, రైతంటే ప్రపంచానికి అన్నం పెట్టె అన్నదాత అలాంటి రైతన్నకి ప్రభుత్వాలు ఎంత చేసిన ఏమి చేసిన తక్కువే గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్దికరణ కి తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాల తో మధ్యలోనే అటకకెక్కింది..నాగార్జునసాగర్ నియోజకవర్గం ఇటీవల సాదా బైనామా క్రమబద్ధికరణ కై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ హాలియా పట్టణంలోని తన నివాసం లో మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నిండా రెండు ఏండ్లు గడవకముందే 2023 అసెంబ్లీ ఎన్నికల కి ముందు



ఇచ్చిన హామీలని ఒకటోకటిగా నెరవేర్చుతూ ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధిని నిలబెట్టుకొంది అని... సాదా బైనామా క్రమబద్ధికరణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోర్ -2025 భూభారతి చట్టాన్ని తీసుకోచ్చి సెక్షన్ -6, సబ్ సెక్షన్ -1 ద్వారా దరఖాస్థులు క్రమబద్దీకరణ అవకాశం కల్పించింది అని అన్నారులి. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్దికరణ కి తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాల తో మధ్యలోనే నిలిచిపోయింది అని తెలిపారు.ఈ సాదా బైనామా క్రమబద్దికరణ కార్యక్రమం ద్వారా రాష్టం లోని దాదాపు 9 లక్షల 80 వేయిల మంది చిన్న సన్నకారు రైతులకి లబ్ది చేకూర్చుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి బృహతకర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొన్ని లక్షల మంది కళ్ళల్లో ఆనందానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మరియు రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి చిన్న సన్నకారు రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్

మరింత పారదర్శకంగా అమలు ఒక్క కాల్తో.ఫిర్యాదు ప్రజా గొంతుక//కౌడిపల్లి//నర్సాపూర్ సెప్టెంబర్ 12//ఇందిరమ్మ ఇండ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందనిశుక్రవారంమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని ఆయన పరిశీలించి వడివడిగా నిర్మాణాలు జరగాలని అధికారులను ఆదేశించారు. పేదవారి సొంతింటి కలసాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని.దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందన్నారు.ఈ క్రమంలో.ఇండ్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. హిమాయత్ నగర్లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్ను ప్రారంభించారన్నారు. దీనికి 1800



599 5991 టోల్ ఫ్రీ నంబర్ను కేటాయించారని అన్నారు. ఉదయం7గంటల నుండి రాత్రి9గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కి లబ్ధిదారులు సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వచ్చే ఫిర్యాదులు సమస్యలను సిబ్బంది తెలుసుకుని వాటిని నోట్ చేసుకొని సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు.అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటోలను అప్లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కలను నెరవేర్చుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తిగా పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.



## పరిశ్రమ శాఖ పనితీరు పై అధికారులతో సమావేశం నిర్వహించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశ్రమ శాఖ పనితీరుపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని, ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని, అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమ శాఖ అధికారులు, టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలను మన యువత వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఈ అంశాన్ని జిల్లా ఉపాధి అధికారి ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, రోడ్డు రవాణా అధికారి రంగా రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి లో మెగా రక్తదాన శిబిరం.

కామారెడ్డి. ప్రజాగొంతుక న్యూస్. కామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్.కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి లో ఈ ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఎల్లారెడ్డి మైనారిటీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు,మాజీ జడ్పిటిసి గయాజీద్దిన్ మరియు సభ్యుల సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా



సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ లు పేర్కొనడం జరిగింది.ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వివిధ సర్వేలో వెల్లడి కావడం జరిగిందని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి.ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి ఆవేదన

ప్రజా గొంతుక ప్రతినిధి /పరకాల సెప్టెంబర్ 12 :హనుమకొండ జిల్లా పరకాల మండలం కౌకొండ గ్రామానికి చెందిన ఓదెల భాస్కర్ అనే వ్యవసాయ కూలి రైతు ఎప్పటిలాగే గడ్డి కట్టివేసి ఉండగా గురువారం రాత్రి భారీ, మెరుపులతో ఉరుములతో వర్షం పడడంతో పిడుగు పడి భాస్కర్ యొక్క ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది వ్యవసాయ కూలీ పని చేసే భాస్కర్ కుటుంబం శోక



సంద్రంలో మునిగిపోయింది ప్రభుత్వం తమకు పై స్పందించి నష్టపరిహారాన్ని అందేలా చేయాలని ధర్మ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఇనుగాల దిలీప్ డిమాండ్ చేశారు.




## ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కవితా పోటీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- లోక నాయకుడు, అభివృద్ధి ప్రధాత నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ కళావేదిక నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక కవితా పోటీ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు మండికారి బాలాజీ, ప్రధాన కార్యదర్శి మంద సురేఖలు ప్రకటించారు."అభివృద్ధి ప్రధాత నరేంద్రమోదీ" అనే అంశంపై గరిష్టంగా 25 పంక్తులలోపు కవితలను రాసి ఈ నెల 15వ తేదీలోగా పంపాలని వారు తెలిపారు. అందిన కవితల్లో ఉత్తమమైనవాటిని ఎంపిక చేసి పుస్తక రూపంలో సంకలనం చేయనున్నట్లు బాలాజీ వివరించారు.ఈ కవితలను పంపిన ప్రతి ఒక్కరికీ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షులు ఈశ్వరీ భూషణం ద్వారా ప్రశంసాపత్రాలు అందజేయబడతాయని తెలిపారు. దేశ అభివృద్ధి దిశగా ప్రధాని మోదీ చేసిన కృషి, ఆయన నాయకత్వాన్ని కవితా మాధుర్యంలో ప్రతిబింబించాలని కవులను మండికారి బాలాజీ కోరారు.



## సనాతన ధర్మ పరిరక్షణకృషిచేయాలి

బీరెల్లి చంద్రారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:సనాతన ధర్మ పరి రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హిందూ ఫౌండర్ ప్రెసిడెంట్, ప్రముఖ యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం బాలాజీ గార్డెన్స్ లో రాచర్ల కమలాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సెప్టెంబర్ 14 బాలాజీ గార్డెన్ లో జరిగే సనాతన ధర్మ పరిరక్షణ అలయెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాధకులు, స్వామీజీలు పీఠాధిపతులు వస్తున్నారని హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. క్రిస్టియన్స్, మహమ్మదీయులు, అందరూ మతమార్పిడిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. తమిళనాడులో కూడా హిందువుల మీద విష ప్రచారం జరుగుతుందని వీటన్నిటిని అరికట్టే బాధ్యత మనందరిపై ఉంటుందని అన్నారు. హిందువులందరినీ చైతన్య పరచడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. 500 మందితో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అలాగే కొన్ని డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యామ్, శ్రీదేవి, సలిగంటి వీరేంద్ర, చలమల్ల నరసింహ, రెంటాల సతీష్ శర్మ,చకిలం ఫణి, తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలుజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా



కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీస్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, దేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్మ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి

## అవసరాలు, యోగక్షేమాలు తీర్చడమే లక్ష్యం



ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 12)భారీ వర్షాలు వరదల కారణంగా తాత్కాలిక శాశ్వత పనులను అంచనాలకు అనుగుణంగా ప్రతిపాదనలను పరిశీలించిన ఎమ్మెల్యే మెదక్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లాలో భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులు కాజ్వేలు, చెరువులు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వతంగా చేపట్టే పనులపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులతో ఇతర అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్లో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సమీక్షించారు ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజా పాలనలో నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి అవసరాలు యోగక్షేమాలు తీర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ నిధులు 10 కోట్లు ఉన్నాయని విపత్తు నిధులు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకృతి విపత్తుల నేపద్యంలో భారీ వర్షాలు వరదలతో జిల్లాలో పంచాయతీరాజ్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించిన రోడ్లు కల్వర్టులు, కాజు వేలు చెరువులు పెద్ద ఎత్తున నష్టం వాటిలిందని చెప్పారు. ఎస్ డి ఆర్ ఎఫ్ నిధులతో తాత్కాలిక, శాశ్వత పనులు అంచనాలు సంబంధిత శాఖల ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు పనులు వేగవంతం చేసి ప్రజలకు రవాణా సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చూడాలని, అధికారులను ఆదేశించారు. అనంతరం మెదక్ సుందరీకరణ పై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ డి ఈ తో కలిసి చర్చించారు. మెదక్ పట్టణం సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని, మెదక్ అన్ని జిల్లాల కంటే వినూత్నంగా ముందు వరుసలో ఉండాలని ఐ లవ్ మెదక్ అనే నినాదంతో ఉండాలన్నారు.ఎంట్రన్స్ రోడ్డు లైటింగ్ మూడు చౌరస్తాలు సుందరీకరణ, బ్రాస్ మెటీరియల్ తో అంబేద్కర్ విగ్రహం తయారు చేయించాలని, మెదక్ చర్చిలో సెంట్రల్ లైటింగ్ ఇంటర్నల్ సిసి రోడ్స్ సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, పంచాయతీరాజ్ ఈ నరసింహులు, ఇరిగేషన్ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళికా అధికారి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడటమే




సీతారాం ఏచూరికిచ్చే ఘన నివాళి: పోతినేని సుదర్శన్ ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 12/ కొత్తగూడెం: భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడటమే సీపీఎం జాతీయ నాయకులు, మాజీ ఎంపీ, అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికిచ్చే నిజమైన నివాళి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. కొత్తగూడెంలో శుక్రవారం సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ంసభ ప్రారంభంలో పోతినేని సుదర్శన్ ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో సీతారాం ఏచూరి చెరగని ముద్ర వేశారని అన్నారు. ఏచూరి తాను జీవించినంత కాలం కమ్యూనిస్టుగా జీవించడమే కాకుండా, తన మరణం తర్వాత కూడా కమ్యూనిస్టు ఆశయాలను బతికించారని కొనియాడారు. ప్రత్యామ్నాయ రాజకీయాలను సృష్టించి భారత రాజ్యాంగాన్ని, లౌకిక విలువలను కాపాడటంలో అన్ని లౌకిక పార్టీలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి కృషి చేశారని తెలిపారు.ప్రపంచ ప్రఖ్యాత నేత, తెలుగు తేజం సీతారాం ఏచూరిని కోల్పోవడం దేశానికే తీరని లోటని ఆయన పేర్కొన్నారు. ఏచూరి విద్యార్థి దశ నుంచే ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ సంఘంలో క్రియాశీలకంగా వ్యవహరించారని గుర్తు చేసుకున్నారు. ఎమర్జెన్సీ సమయంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని ఎదురించిన ధైర్యశాలి అని కొనియాడారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరెస్సెస్ కనుసన్నల్లో భారత రాజ్యాంగంపై దాడి జరుగుతోందని ఆయన విమర్శించారు. రాజ్యాంగంలోని లౌకిక ప్రజాస్వామ్యం, ఫెడరల్ వ్యవస్థ వంటి మౌలిక అంశాలపై దాడి చేస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ రాజ్యాంగంపై చేస్తున్న దాడిని ఏచూరి పార్లమెంటులో, బయట దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాల ద్వారా బట్టబయలు చేశారని చెప్పారు.దోపిడీ లేని సమాజం కోసం అనునిత్యం పోరాడిన ఉద్యమ నేత ఏచూరి అని, ఆయన మరణం దేశానికి, ప్రజలకు తీవ్ర నష్టమని అన్నారు. అధికార, ప్రతిపక్షాలు మెచ్చిన నేతగా ఆయన ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డులు అందుకున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, సహజ వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో ఏచూరికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. జ్యోతి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, వీర్ల రమేష్, కున్సోత్ ధర్మా, కొండబోయిన వెంకటేశ్వర్లు, వాంకుడోత్ కోబల్, పాల్వంచ పట్టణ కార్యదర్శి పి. తులసీరాం, పాల్వంచ మండల కార్యదర్శి పి. వెంకట్రావు, టేకులపల్లి మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సన్నద్ధం కావాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



– కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26 కు సంబంధించి వరి పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై అదనపు కలెక్టర్ బి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389, సాధారణ రకం ధాన్యానికి 2369 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు , టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ట్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ముందు జరిగిన భూ నిర్వాసితుల ధర్నా కార్యక్రమంలో మాట్లాడిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,సీపీఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరిగితే, ఊరుకునేది లేదని ఉద్దేశపూర్వకంగా రైతులను మోసం చేస్తే ఎంతటి పోరాటానికి అయిన సిద్ధం ఆయన అన్నారు. భూనిర్వాసితులకు మార్కెట్ విలువ కంటే 3 రేట్లు ఎక్కువ నష్టపరిహారం ఇవ్వాలి.మీ స్వార్థానికి అలైన్మెంట్ మార్చకపోతే భూములు కోల్పోతున్న రైతులకు గోల్డెన్ ఫారెస్ట్ భూములు కొనుగోలు చేసి ఇవ్వాలని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే, ఆయన అన్న మంత్రి రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారు బడా బాబులకు న్యాయం చేయడం కోసమే రైతులకు అన్యాయం చేస్తున్నారా అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రశించారు.

# ఘనంగాకామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి




నల్గొండ జిల్లా ప్రతినిధి/షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:12కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిసందర్భం గా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా సిపిఎం అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరిప్రథమ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు తెలిపిన ఐద్వా మహిళా నాయకులు కారం పూడి ధనమ్మ

# లోతట్టు ప్రాంత మున్సిపాలిటీ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టాలిజిల్లా యంత్రాంగం ప్రజల రక్షణలో అందుబాటులో ఉందిమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 12) మెదక్ మున్సిపాలిటీలోని గోల్కొండ వీధి మరియు గాంధీ నగర్ లో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఇండ్లలోకి నీరు చేరిన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం మెదక్ మున్సిపాలిటీలోని గోల్కొండ వీధి మరియు గాంధీ నగర్ లో ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఇండ్లలోకి నీరు చేరిన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో లోతట్టు ప్రాంతాలలో అధిక వర్షాలు నేపథ్యంలో భారీ వరద నీరు వచ్చి చేరుతుందని పరిష్కార మార్గాలు అన్వేషించి తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తున్నామన్నారు.మురికి కాలువలు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. భారీ వర్షాలు నేపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలనిఅత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని కోరారు. మన జిల్లాలో కొన్ని చోట్ల భారీగా వర్షపాతం నమోదైంది అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూతన వీఆర్వోలుగా ఐదుగురు నియామకం

ప్రజా గొంతుక సెప్టెంబర్ 12 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వీఆర్వో వీఆర్ఏ నియామకల లో ములకలపల్లి మండల తాహసీల్దార్ కార్యాలయంలో నూతన వీఆర్వోలకు శుక్రవారం నియామక పత్రాలను అందజేసిన తాసిల్దార్ గన్యా నాయక్.నూతనంగా నియమితులైన రెవెన్యూ గ్రామాలు ములకలపల్లి రెవెన్యూ బి కోటేశ్వరరావు,జగన్నాధపురం రెవెన్యూ పి నవీన్,పూసుగూడెం రెవెన్యూ బి శ్రీనివాస్,మూకమామిడి రెవెన్యూ జి నరసింహరావు,తిమ్మంపేట రెవెన్యూ ఈ విజయలక్ష్మి నియమించడం జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ గన్యా నాయక్,డిప్యూటీ తాసిల్దార్ భాగ్యలక్ష్మి,ఆర్ ఐ సత్యవతి,ఆర్ ఐ బద్రు శుభాకాంక్షలు తెలియజేశారు.

10

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం13 సెప్టెంబర్2025



# విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగాకర్నాటిశంకరయ్యఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం చౌటుప్పల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం. తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చౌటుప్పల సర్వసభ్య సమావేశం కర్నాటి శంకరయ్య అధ్యక్షతన తేదీ12.09.2025 న చౌటుప్పల్ పెన్షనర్ల భవనమునందు నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవ కార్య క్రమములలో పాల్గొనాలని సూచించారు. అనంతరం శ్రీ భీష్మ రెడ్డి మల్లయ్య గోపాల్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. అధ్యక్షునిగా భీమిడి మోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా కానుగుల వెంకటయ్య ఆర్థిక కార్యదర్శిగా బడుగు శ్రీరాములు సహ అధ్యక్షులు ఎండి రజాక్ ఉపాధ్యక్షులు ఎన్ కృష్ణయ్య మహిళా ఉపాధ్యక్షులు ఎన్ నాగమణి సహాయ కార్యదర్శి సిహెచ్ వీరయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి వి బిక్కు ప్రచార కార్యదర్శి వి కిషోర్ జిల్లా కౌన్సిలర్ కే గీతాంజలి వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. వీరి చేత విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో మోటె సత్తయ్య సిహెచ్ రాజయ్య ఏం పాండురంగ చారి బి ఆగయ్య బి బుచ్చయ్య అనేకమంది పెన్షనర్లు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

# హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో,సైబర్ నేరాల పట్ల,ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు.

సత్తుపల్లి సెప్టెంబర్ 12, ప్రజా గొంతుక న్యూస్: సత్తుపల్లిలో ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు.సత్తుపల్లి లో ఉన్న జె వి ఆర్ ఐటీఐ కళాశాల నందు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సత్తుపల్లి మండల చైర్మన్ అన్సర్ బుక్ మధు మాట్లాడుతూ సైబర్ మోసాలు, సోషల్ మీడియా అపోహలు, బ్యాంక్ ఒటిపి, మోసాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటర్నెట్ వాడేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, మోసాలు జరిగితే వెంటనే 1930 హెల్ప్లైన్ లేదా,లో ఫిర్యాదు చేయాలని





సూచించారు. అదేవిధంగా పెనుబల్లి మండల చైర్మన్ సందీప్, వేంసూర్ మండల చైర్మన్ శేఖర్,జాయింట్ సెక్రెటరీ నాగరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జెవిర్ ఐటిఐ కాలేజ్ చైర్మన్ మహాదేవ మాధవాచారి, మాధవి, రామకృష్ణ , ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని విద్యార్థులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల పై క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్ ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం పరిధిలో ఆర్ %డ%బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, డిపిఓ వీర బుచ్చయ్య, ఈఈ పి ఆర్ గిరీష్ బాబు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 12 /కొత్తగూడెం: స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఐఓసీ అంతర్జాతీయ అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జెన్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం పర్యటన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో జరిగిన సదస్సులో ఆయన సిక్కు కుటుంబాలతో సమావేశమయ్యారు.భగత్ సింగ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొహిందర్ సింగ్ మాట్లాడుతూ, దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయని పోరాట పటిమ సిక్కు జాతికి ఉందని అన్నారు. పంజాబ్ నుంచి ఉపాధి కోసం భద్రాద్రి జిల్లాకు, ముఖ్యంగా కొత్తగూడెం పట్టణానికి వలస వచ్చిన సిక్కు కుటుంబాలకు తాను అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో స్థిరపడిన సిక్కు కుటుంబాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ, సీపీఐ పార్టీ అనాదిగా సిక్కు కుటుంబాలకు అండగా ఉందని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఐఓసీ అంతర్జాతీయ అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జెన్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఐఓసీ సభ్యులు నల్లా సురేష్, రెడ్డి, వెంకటేష్ రెడ్డి, సందీపట్ల శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, నాయకులు భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయకుమార్, సత్యనారాయణాచారి, నేరెళ్ల శ్రీనివాస్, దుర్గ, ఫెడరేషన్ నాయకులు పున్నం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మోజిగూడెం గ్రామము లో ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ హాజరయ్యారు. గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



వైద్య శిబిరంలో భాగంగా బీపీ, షుగర్ లతో పాటు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులకు వైద్యం చేయించుకున్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేసిన కామినేని వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కామినేని హాస్పిటల్ సూపర్ వైజర్ బాలకృష్ణ, వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

ఎండి పాషా, గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం పార్టీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలకు అనేక పోరాటాలు చేసి సాధించిన గొప్ప వ్యక్తిని అన్నారు.




ఆనాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ఎదిరించి నిలబడిన ధైర్యశాలి అన్నారు. విద్యార్థి ఉద్యమం నాయకుడి నుండి సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి వరకు ఎదిగి ఒదిగి న తెలుగు తేజమని అన్నారు. పేరులోని సీతారాం ఉన్న మతోన్మాద శక్తులకు పరుశరాముడి గా నిలబడ్డ వ్యక్తి అని అన్నారు. ఎండి పాషా మాట్లాడుతూ రాజ్యసభలో సైతం ప్రజా వ్యతిరేక చట్టాలను సవరించిన ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత అని అన్నారు. కమ్యూనిస్టుగా పుట్టి, కమ్యూనిస్టుగా మరణించడం అంటే మహాత్ముడితో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు, బండారు నరసింహ, బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, ఉష్కాగుల శ్రీను, ఆకుల ధర్మయ్య, ఈ దయ, ధర్మారెడ్డి, మల్లేష్, ఐలయ్య, స్వామి, బొడ్డు అంజిరెడ్డి, చింతకింది పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, శివ, రాములు, యాదయ్య, మదర్, శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.



# వాన జోరు,వరద హోరు: మత్తడి దూకడంతో రాస్తా బంద్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:12:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామ పెద్ద చెరువు గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల అలుగుపారి, శనివారం నాడు ఒకే రోజు భారీ వర్షం కురవగా ఒక్కసారిగా మత్తడి దూకి ఉధృతంగా పారుతుండడంతో, గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కానీ సమీప గ్రామాలకు వెళ్లాల్సిన ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి. వ్యవసాయ పనులకు బావుల వద్దకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇట్టి విషయం తెలుసుకున్న మద్దూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్మోహన్, మరియు పోలీస్ సిబ్బంది, ప్రవహిస్తున్న మత్తడి వద్దకు వెంటనే చేరుకుని, రోడ్డుకి ఇరువైపులా అడ్డంగా ట్రాక్టర్లను స్థిరపరిచి, ఎవరు వెళ్లకుండా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు తగిన సూచనలు తెలియపరిచారు. వారు మాట్లాడుతూ, గాగిళ్ళాపుర్ నుండి నర్సాయపల్లి, చేర్యాలకి వెళ్లే ప్రయాణీకులు మరియు నర్సాయపల్లి నుండి గాగిళ్ళాపుర్ వచ్చే ప్రయాణీకులు మరియు దూర ప్రయాణీకులు, ప్రస్తుతం మద్దూరు,ముస్త్యాల మీదుగా వెళ్లాలని సూచించారు. మరియు గ్రామ ప్రజలు, మత్స్యకారులు, శ్రామికులు, గొర్రెలకాపరులు, గీత కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు అలుగు పోస్తున్న ప్రదేశాలకు వెళ్లకుండా పలు జాగ్రత్తలు పాటిస్తూ, మీ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తెలియజేశారు. వారి వెంట ఎం.పి.ఓ వెంకటేష్ మరియు గాగిళ్ళాపుర్ గ్రామ పంచాయితీ కారొబర్ బోయిని శ్రీకాంత్, గ్రామపంచాయితీ సిబ్బంది, ఏలూరి కర్నాకర్, ఏలూరి యాదగిరి, ఏలూరి యాదయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి ఎస్పీ అశోక్ కుమార్







జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలో పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి,కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్వెస్టిగేషన్ అండ్ బిల్డింగ్ ది కేసు ఫైల్ అంశంలపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమని నిర్వహించడం జరిగి%శీ%ది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు.కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో , నాన్ గ్రేవ్ ,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో,గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం,సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జిషీట్ ఫైల్‌ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమ%శీ% లో వివరించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమం లో డిఎస్పి రఘు చంధర్, సి.ఐ లు అనిల్ కుమార్, సురేష్, సుధాకర్, రామ్ నర్సింహ రెడ్డి, రవి, కరుణాకర్ ,ఎస్.ఐలు,స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# టిఎల్ఎం మేలాతో బోధన సులభతరం : కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, సెప్టెంబర్ 12 (ప్రజాగొంతుక) : ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాలను నేర్పించడం విద్యార్థులకు చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా (%ుముఎ్ట్రఅఅస్త్ర ాముతీఅఅఅస్త్ర మీఢవతీఋుశ్రీ వీవశ్రీఋ%) మేళా కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ చంద్రరెడ్డి ని కార్పొరేటర్ రాగం శాలువాతో సత్కరించి స్వాగతించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. %ుూవీ% మేళా అనేది విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో బోధన-అభ్యాస పద్ధతులను మెరుగుపరచడం కోసం నిర్వహించే ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఉపాధ్యాయులు సృజనాత్మకంగా రూపొందించిన బోధన వస్తువులను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్) పాఠశాలల్లో బోధన అభ్యాస ప్రక్రియలను మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలను పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు గమనించి విద్యార్థులందరికీ సులభంగా అభ్యసించవచ్చని ఉపాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, శేరిలింగంపల్లి జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, మండల్ ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రాములు, మాదాపూర్ ప్రధానోపాధ్యాయులు బస్వలింగం,%ు=జూహీూ% స్టేట్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, %ు=జూహీూ% మండల్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, గోపినగర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శివరాజ్, సురభికాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, సురభికాలనీ ఎంపీపీఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కర్ణ, దుర్గభవాని, కేశవరెడ్డి, సీ.ఆర్.పి భాగ్యమ్మ, రాములు, నరేందర్, శ్వేతా, అర్జునయ్య, యూసుఫ్, శివశంకర్, %ూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






# గంజాయి అక్రమ రవాణా నిందితుడు అరెస్ట్ ఏసీపీ జి. కృష్ణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం జరిపిన వాహనాల తనిఖీలో కారు డిక్కీలో 4.098 కిలోల ఎండు గంజాయి (విలువ రూ.2,04,000), ఒక కారు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో ఏసీపీ పెద్దపల్లి జి. కృష్ణ మాట్లాడుతూ గంజాయి పండించే, తరలించే, అమ్మే, సేవించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.అరెస్టైన నిందితుడు:ఏ 1. కంసాని అరుణ్ (20)పరారిలో ఉన్న నిందితులుఏ 2. బొల్లెద్దు మహేందర్ (24)ఏ 3. చీమల ఆకాష్ (19 )అరెస్ట్ అయిన నిందితుడు గంజాయి కి బానిసై, దానిని అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తున్నట్టు విచారణలో ఒప్పుకున్నాడు. కిలో గంజాయిని రూ.50,000కి కాలేజీ విద్యార్థులు, ఇతరులకు విక్రయిస్తున్నట్టు తెలిపాడు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు, డీసీపీ పెద్దపల్లి పి. కరుణాకర్, ఏసీపీ జి. కృష్ణ, సీఐ సుల్తానాబాద్ జి. సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిపారు. ఎస్ఐ దీకొండ రమేష్, ఏఎస్సై రత్నాకర్, కానిస్టేబుళ్లు రాజు యాదవ్, హరీష్, రాము, శివశంకర్, రాజేందర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.నిందితులను పట్టుకున్న పోలీసు బృందాన్ని ఏసీపీ గజ్జి కృష్ణ అభినందించారు.



# త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ట్రిబల్ ఆర్ అలైన్మెంట్ మారుస్తామని రైతులకు మాటిచ్చి మోసం చేసిందని ఎమ్మెల్సీ నెల్లికంటివ్ సత్యం, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిజెపి నాయకుడు గంగిడి మనోహర్ రెడ్డి తదితర నాయకులు ధర్నా లో పాల్గొని సంఘీభావం తెలిపారు, చౌటుప్పల్ వద్ద జాతీయ రహదారిపై ధర్నా చేయడానికి ప్రయత్నించిన త్రిబుల్ ఆర్ బాధితులను అరెస్టు చేసి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని మార్చాలని డిమాండ్ చేశారు చౌటుప్పల్ హెచ్ఎండిఏ పరిధి నుండి అలైన్మెంట్ ని మార్చాలన్నారు, రైతుల పక్షాన పార్టీలకు అతీతంగా పోరాడుతామని వారు తెలిపారు, రైతులకు భూమికి భూమి, మార్కెట్ ధర కేటాయించాలని డిమాండ్ చేశారు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం పేదల కల సాకారం

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల కోరుట్ల మండలం సర్పరాజుపూర్ గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా కోరుట్ల మండలానికి సంబంధించి సర్పరాజ్ పూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారు.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని లబ్ధిదారులు భూమి విజయ, పెంట లక్ష్మి,పెద్ది గంగు లు పూర్తిచేసుకుని శుక్రవారం రోజున గృహప్రవేశం చేశారు.. ఈ గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై, నూతన గృహ ప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనీ,ఆ పథకాలలో ముఖ్యమైనది ఇందిరమ్మ ఇల్లు పేదలకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు ప్రభుత్వం ఇళ్లను 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తోందినీ అన్నారు..కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.. ఇల్లు లేని వారికి ఇది ఒక గొప్ప పండుగ వాతావరణంలా మారిందనీ గ్రామాల్లో, పట్టణాల్లో పేదలకు అందజేస్తున్న ఈ ఇళ్లు వారిలో నూతన ఉత్సాహం కలిగిస్తుందని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఇల్లు కలిగిన ప్రతి పేదవాడి ముఖంలో కనబడుతున్న ఆ ఆనందం ఇదే ఇందిరమ్మ ఇల్లు పథకం విజయానికి నిదర్శనం అని కొనియాడారు. నూతన గృహ ప్రవేశం అనంతరం లబ్ధిదారులకు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినటువంటి తెలంగాణ ప్రభుత్వానికి , కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు కీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షుడు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేశ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కర లింబాద్రి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మాజీ జడ్పీటీసీ తోట గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య,గంగారెడ్డి, గంగ మల్లయ్య,వివిధ హెూదాల ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.










# నూతన ఎంపీడీవో ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం నూతన ఎంపీడీవో గా మమత బాధ్యతలు స్వీకరించారు, ప్రజల సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని న్యాయం జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్,మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కొడవటూరు దేవస్థాన చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి , సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు, దిడిగ రమేష్ , గోలి బుచ్చిరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, కొన్నే గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధిరాములు, ఉప్పలయ, సత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వాన జోరు,వరద హెూరు: మత్తడి దూకడంతో రాస్తా బంద్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:12:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామ పెద్ద చెరువు గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల అలుగుపారి, ఒకే రోజు భారీ వర్షం కురవగా ఒక్కసారిగా మత్తడి దూకి ఉధృతంగా పారుతుండడంతో, గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, కానీ సమీప గ్రామాలకు వెళ్లాల్సిన ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి. వ్యవసాయ పనులకు బావుల వద్దకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇట్టి విషయం తెలుసుకున్న మద్దూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్మోహన్, మరియు పోలీస్ సిబ్బంది, ప్రవహిస్తున్న మత్తడి వద్దకు వెంటనే చేరుకుని, రోడ్డుకి ఇరువైపులా అడ్డంగా ట్రాక్టర్లను స్థిరపరిచి, ఎవరు వెళ్లకుండా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు తగిన సూచనలు తెలియపరిచారు. వారు మాట్లాడుతూ, గాగిళ్ళాపుర్ నుండి నర్సాయపల్లి, చేర్యాలకి వెళ్లే ప్రయాణీకులు మరియు నర్సాయపల్లి నుండి గాగిళ్ళాపుర్ వచ్చే ప్రయాణీకులు మరియు దూర ప్రయాణీకులు, ప్రస్తుతం మద్దూరు,ముస్త్యాల మీదుగా వెళ్లాలని సూచించారు. మరియు గ్రామ ప్రజలు, మత్స్యకారులు, శ్రామికులు, గొర్రెలకాపరులు, గీత కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు అలుగు పోస్తున్న ప్రదేశాలకు వెళ్లకుండా పలు జాగ్రత్తలు పాటిస్తూ, మీ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని తెలియజేశారు. వారి వెంట ఎం.పి.ఓ వెంకటేష్ మరియు గాగిళ్ళాపుర్ గ్రామ పంచాయితీ కారొబర్ బోయిని శ్రీకాంత్, గ్రామపంచాయితీ సిబ్బంది, ఏలూరి కర్నాకర్, ఏలూరి యాదగిరి, ఏలూరి యాదయ్య, తదితరులు ఉన్నారు.